
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
10 డిసెంబర్ 2025





# కర్ణాటకలో తెలంగాణ ఇద్దరు నేతల కిడ్నాప్

**బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరు పార్టీల నాయకులు**

- బషిరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- కేసు నమోదు చేసి కర్ణాటక బదిలీ చేసిన పోలీసులు
- పోలీస్ అదుపులో కిడ్నాపర్లు

వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 9 (జనం సాక్షి): తెలంగాణకు చెందిన ఇద్దరు నేతలు కర్ణాటక రాష్ట్రంలో కిడ్నాప్ గురి అయ్యారు. రెండు పార్టీల నాయకులు పరస్పరం కిడ్నాప్ కు పాల్పడినట్లు వదంతులు వ్యాపించాయి. దీంతో రెండు పార్టీలకు చెందిన నాయకులు కర్ణాటకలో జరిగిన కిడ్నాప్ సంఘటనపై బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి కర్ణాటక రాష్ట్రానికి బదిలీ చేశారు. వివరాల్లోకి వెళితేస్థానిక సంస్థల ఎన్నికలు లేదా అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగిన ఆ గ్రామంలో ప్రతిపక్ష నేతల మధ్య ఘర్షణతో అల్లర్లతో ఆ గ్రామం హడలెత్తిపోతుంది. వికారాబాద్ జిల్లాలోని బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో ఇద్దరు నేతల కిడ్నాప్ సోమవారం అర్ధరాత్రి కిడ్నాప్ గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బీఆర్ఎస్ పార్టీ నుంచి సికిందర్ ఖాన్ కుమారుడు సైఫ్ ఖాన్, కాంగ్రెస్ నుంచి ఖలీద్ భార్య సీమసుల్తానా, ఎన్నికల బరిలో ఉన్నారు. కాగా సోమవారం అర్ధరాత్రి మాజీ సర్పంచ్ సీమసుల్తానా భర్త ఖలీద్ ను బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేసినట్లు సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సికందర్ ఖాన్ ఇంటి పై దాడి చేసి తన అన్న కొడుకు అయినా అంజాద్ ఖాన్ ను కిడ్నాప్ చేశారు. ఈ మేరకు ఇరు పార్టీల నాయకులు బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కిడ్నాప్ కర్ణాటక రాష్ట్రంలో జరిగినందున కేసు నమోదు చేసి కర్ణాటక కు బదిలీ చేశారు. ఇదిలా ఉంటే ఇద్దరు పార్టీ నేతల ఘర్షణలో ముచ్చట మూడో అభ్యర్థి తన ప్రచారాన్ని సాఫీగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నాడు. జనాల్లో వ్యతిరేకత.. ఎన్నికల్లో గెలుపొంది ప్రజలకు సేవ చేయాల్సిన నాయకులే గొడవపడుతుంటే వారి చేష్టలను చూస్తున్న గ్రామ ప్రజలు నేతల తీరుపై మండిపడుతున్నారు. ఎన్నికలు జరగక ముందే నాయకుల పరిస్థితి ఇలా ఉంటే వీరు గెలిచి గ్రామాన్ని ఎలా ఉద్ధరిస్తారని, ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కిడ్నాప్ కు కారణాలు.. ఇరు నేతల పై గతంలో నేరారోపణలు ఉన్నాయి. వ్యక్తిగతంగా ఒక నాయకుడు పెద్ద మొత్తంలో ఒకరి వద్ద అప్పు తీసుకుని సకాలంలో చెల్లించకపోవటంతో కిడ్నాప్ కు పాల్పడినట్లు ఆరోపణలు వెలుగులోకి రాగా మరోపక్క రాజకీయ ఓటమిని ముందే అంచనా వేసి కిడ్నాప్ కు పాల్పడినట్లు ఇరు పార్టీ నేతల్లో ఒకరి పై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలు. మైల్వార్ లో నిఘా కరువై.. గత సంవత్సరాల నుండి ఎన్నో ఎన్నికల్లో ఘర్షణలు చోటుచేసుకున్న సంఘటనలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల వేళ పోలీసుల బందోబస్తు లేకపోవటం ఇందుకు కారణమని చెప్పవచ్చు.

## కనీస మద్దతు ధరల పెంపుపై లోకసభలో వివరణ



- ఎంపీ ఈటల ప్రశ్నకు సమాధానంగా కేంద్ర సహాయ మంత్రి రాంనాథ్ ఠాకూర్
- ఎంఎస్‌పీల భారీ పెంపు.. రైతులకు మోదీ హామీ నెరవేరింది!

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9 (జనం సాక్షి) :** దేశవ్యాప్తంగా 22 ప్రధాన పంటలకు కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) గణనీయంగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం రైతన్నలకు మరోసారి భరోసా కల్పించింది. లోక్‌సభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రాంనాథ్ ఠాకూర్ సమగ్ర సమాధానం ఇచ్చారు.ప్రతి ఏటా సీఏసీపీ (కమీషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్) సిఫార్సుల ఆధారంగా పంటల ఉత్పత్తి ఖర్చు, మార్కెట్ ధోరణులు, దిగుబడి, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకొని ఎంఎస్‌పీ నిర్ణయిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రైతుల ఉత్పత్తి ఖర్చుపై కనీసం ఒకటిన్నర రెట్లు (150 శాతం) మద్దతు ధర ఉండేలా బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

2014-15తో పోలిస్తే ప్రస్తుతం ఎంఎస్‌పీల్లో భారీ పెరుగుదల ఉందని మంత్రి గుర్తు చేశారు. ఉదాహరణకు పత్తి ఎంఎస్‌పీ 2015లో క్వింటాల్‌కు రూ.4,100 ఉండగా, 2025-26 సీజన్‌కు రూ.8,111కు చేరింది. అలాగే సన్‌ఫ్లవర్ రూ.3,800 నుంచి రూ.7,721కు, సాధారణ వరి రూ.1,410 నుంచి రూ.2,369కు పెరిగింది. మిగతా పంటల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ఆయన పార్లమెంట్‌లో టేబుల్ చేశారు.

ఈ సమాధానంపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వ్యవసాయ రంగం బలోపేతమవుతోందని కొనియాడారు. ఎరువులపై భారీ సబ్సిడీ, పంటలకు గణనీయ మద్దతు ధర, పీఎం-కిసాన్ వంటి పథకాలతో రైతు సంక్షేమం నిజంగా అమలవుతోందని ఆయన అన్నారు. రైతు ఆదాయం పెరిగితేనే రాష్ట్రాలు-దేశం అభివృద్ధి చెందుతాయని ఈటల ఒక్కసారి మళ్లీ గుర్తు చేశారు.ఈ చర్చ ద్వారా మోదీ ప్రభుత్వం రైతు హితానికి ఎంకల్పంతో ఉందన్న సందేశం మరోసారి స్పష్టమైంది.

## ఆధునిక పద్ధతుల్లో డంపింగ్ యార్డ్ వ్యర్థాల తొలగింపు

**మున్సిపల్ కమిషనర్ యాదగిరి వెల్లడి**



**తాండూరు డిసెంబర్ 9(జనంసాక్షి) :** మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో సంవత్సరాల తరబడిగా పేరుకుపోయిన వ్యర్థాలను ఆధునిక యంత్రం ద్వారా తొలగిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ యాదగిరి వెల్లడించారు. మంగళవారం ఆయన డి. ఈ మణిపాల్, ఏ ఈ ఖాజా హుస్సేన్, ఉదయ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం వెంకటయ్య ల తో కలిసి డంపింగ్ యార్డ్ లోని బయో మైనింగ్ ఆధునిక యంత్రాన్ని పరిశీలించారు. బయో మైనింగ్ అనేది చెత్త నిలవలను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరచి ఆధునిక విధానమని కమిషనర్ వివరించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డ్‌లో పేరుకపోయిన వ్యర్థాలను ఆధునిక యంత్రాల సహాయంతో వడకట్టి తిరిగి ఆ వ్యర్థాలను ఉపయోగించగల పదార్థాలను వేరు చేసే ప్రక్రియ ఈ యంత్రంలో ఉందని చెప్పారు. ఈ ప్రక్రియలో మట్టి, ప్లాస్టిక్, ఇనుము, గాజు, పరిశ్రమల్లో ఉపయోగపడే ఆర్డిఎఫ్ వంటి విలువైన పదార్థాలు తిరిగి పొందపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బయో మైనింగ్ తో డంపింగ్ యార్డ్ పరిమాణం తగ్గి పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని తెలిపారు. భూ, వాయు కాలుష్యాలు తగ్గడంతో పాటు చెత్త దుర్వాసన, దోమల సమస్యలు తగ్గి ప్రజారోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ఇది స్వచ్ఛమైన, సుస్థిరమైన పట్టణాల నిర్మాణానికి దోదపడుతుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో గద్దెనెక్కి ప్రజలను మోసం

**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**




**తాండూరు డిసెంబర్ 9(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచారం చివరి రోజైన మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి డివై చిన్న నర్సింలును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందన్నారు.మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవాచేశారు. ఒకసారి మోసపోయి ప్రజలు గోస పడుతున్నారు.మళ్ళీ కాంగ్రెస్ ప్రజలను మోసం చేయాలని చూస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి

## ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

## కేశంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్



**కేశంపేట, డిసెంబర్ 9 (జనం సాక్షి ) :** కేశంపేట గ్రామ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం తనకు కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ అన్నారు. తన మద్దతుదారులు, బరిలో నిలిచిన వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు. సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వారి సంక్షేమానికి పాటుపడుతానన్నారు.

# సుల్తాన్పల్లి అభివృద్ధికి 'లేడీస్ హ్యాండ్ బ్యాగ్' గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## సుల్తాన్పల్లి సర్పంచ్ అభ్యర్థి వెంకటేష్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,డిసెంబర్8(జనంసాక్షి) :** సుల్తాన్పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకువెళ్తానని సుల్తాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్ ముదిరాజ్ పేర్కొన్నారు.సోమవారం రోజు చివరి ప్రచారం కావడంతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర ముదిరాజ్ తో కలిసి గ్రామంలోని ప్రతి వార్డు, ప్రతి ఇంటిని సందర్శించి లేడీస్ హ్యాండ్ పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలతో వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, సుల్తాన్పల్లిని సమగ్ర అభివృద్ధి గ్రామంగా తీర్చిదిద్దటం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఆర్థిక బలం, పచ్చదనం%-%శుభ్రత వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని వారు చెప్పారు. తానను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించడం, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, గ్రామం మొత్తం ఎల్ఇడి వీధి దీపాల ఏర్పాటుతో వెలుగులు నింపడం, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, చిన్నతరహా ఉపాధి అవకాశాల ప్రోత్సాహం మహిళల స్వయంసహాయక సంఘాలకు బలోపేతం, ఉపాధి అవకాశాల కల్పన పచ్చదనం పెంపు, పారిశుధ్య చర్యల విస్తరణ, వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం అందించే పథకాల సులభ లభ్యత సుల్తాన్పల్లి అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, గ్రామ ప్రజల ఆశలు నెరవేర్చేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెందుతున్నారు

## బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బుర్కుంట సతీష్ ను గెలిపించండి



**రాజేంద్రనగర్, డిసెంబర్9(జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు విసుగు చెందుతున్నారని తిరిగి కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్నికల నేపథ్యంలో నర్క్యాడ గ్రామంలో ఆమె బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బూర్గుంట సతీష్ కు మద్దతుగా ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం పూర్తిగా దివాలా తీసింది. ఖజానా ఖాళీ అయిపోయింది. అభివృద్ధి అనే పేరుతో కేవలం ప్రకటనలే పెరిగాయి కానీ పనులు కనిపించడం లేదు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని, పంచాయతీలు%-%గిరిజన తండాలు-పట్టణ స్థానిక సంస్థలకు కూడా అవసరమైన నిధులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె వాక్యానించారు. రైతు, కార్మిక, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు నిరాశలో ఉన్నారని రాష్ట్రం మొత్తం కెసిఆర్ పాలనను కోరుకుంటుందనీ, నర్కుడ గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ అభ్యర్థి బుర్కుంట సతీష్ కు ఎన్నికల సంఘం కేటాయించిన బంతి గుర్తుకు (ఫుట్బాల్) కు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మీ... నర్క్యాడ సర్పంచ్ అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించండి

## కత్తెర గుర్తుకు ఓటు వేయండి



**రాజేంద్రనగర్, డిసెంబర్9(జనంసాక్షి) :** నర్కుడ గ్రామ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తనను అన్నగా, తమ్ముగా, సోదరునిగా ఇన్ని ఏళ్ళు అక్కున చేర్చుకున్నారని, గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యలు తీరాలంటే సర్పంచ్ అభ్యర్థి గా నేనైనా నానావాల కుమార్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని ఆయన కోరారు. మంగళవారం ప్రచారం చివరి రోజు కావడంతో మధ్యాహ్నం బహిరంగ ర్యాలీ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ మద్దతుతోనిర్వహించిన బహిరంగ ర్యాలీలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా నానవాళ్ల కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పారదర్శక పాలన అందిస్తానని, గ్రామస్తులను కలిసి "కత్తెర" గుర్తుకు మద్దతు కోరారు.ఈ సందర్భంగా ఆయన ప్రకటించిన ప్రధాన హామీలు 5 సంవత్సరాల ఇంటి పన్ను పూర్తి మాఫీ (స్వంత నిధులతో) నిరంతర శుద్ధ తాగునీరు,ఆడపిల్ల పెళ్లికి రూ.25,000 ఆర్థిక సహాయం, గర్భిణీకి రూ.5,000 పౌష్టికాహార సహాయం.పారిశుద్ధ్యం, పచ్చదనం, కాలుష్యరహిత గ్రామం,గ్రామమంతా సీసీ కెమెరాలు, ఉచిత వైద్య శిబిరాలు, ఓపెన్ జిమ్‌లు, యువతకు ఉపాధి%-%విద్య సహాయం, మహిళల డ్వాక్రా బృందాల బలోపేతం, రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు హామీలుగా తన కు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

## సర్పంచ్ అభ్యర్థి ఎదిరే నాగేశ్వర్



**కేశంపేట, డిసెంబర్ 9 (జనం సాక్షి ) :** భోధునం పల్లి గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఎదిరే నాగేశ్వర్ అన్నారు. గ్రామంలో తన మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. తనకు కేటాయించిన రింగు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.



# ఘనంగా ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**నిజాంపేట్ డిసెంబర్ 9( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సహకారం చేసిన ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సీనియర్ నాయకులు కార్యకర్తల సమక్ష%శీ%లో కేక్ కట్ చేసి సోనియా గాంధీ కి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సోనియా గాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ, ప్రజల మనసును గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన మహానీయ నాయకత్వం సోనియాదేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వబోతున్నామని హనుమంత్ రెడ్డి తెలిపారు. నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి, తెలంగాణ అభివృద్ధి పథంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనియా గాంధీకి ఆయురారోగ్యాలు కలగాలని, ఇంకా ప్రజాసేవలో మరెన్నో అడుగులు ముందుకు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ అభ్యర్థి నేనావత్ భారతి రవీందర్



**కేశంపేట డిసెంబర్ 9 (జనం సాక్షి ) :** సుందరాపురం గ్రామ సర్పంచ్ గా తనను గెలిపించాలని బీ ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో బరిలో దిగిన సర్పంచ్ అభ్యర్థి నేనావత్ భారతి రవీందర్ ఓటర్లను కోరారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మరోసారి తనకు అవకాశం కల్పించాలన్నారు. సర్పంచ్ గా గెలిస్తే గ్రామ అభివృద్ధి కోసం అపర్నిశలు కృషి చేస్తానని భారతి అన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా...

## అందుబాటులో ఉంటూ మొదల్లగూడ గ్రామ ప్రగతికి బాటలు వేస్తా

## మొదల్లగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కల్పనా వెంకటేష్

**షాద్‌నగర్: (జనంసాక్షి)** ప్రజలు ఆశీర్వదించి తమను గెలిపిస్తే తమ గ్రామాన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రగతికి బాటలు వేస్తామని రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మొదల్లగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కల్పనా వెంకటేష్ అన్నారు వీరికి మద్దతుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ఫలాలు అందుకోవడానికి ప్రతి ఒక్కరు అధికార పార్టీ అభ్యర్థి కల్పన వెంకటేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగరేల్లి నర్సింలు చీకుర్తీ సుదర్శన్ శ్రీపతి రెడ్డి గడ్డం జంగయ్య ప్రవీణ్ రెడ్డి యాదగిరి రెడ్డి రాజలింగం గౌడ్ మరియు వార్డు సభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా దీక్షా విజయ్ దివాస్ వేడుకలు

### కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం




**ఉప్పల్ డిసెంబర్ 09 (జనంసాక్షి ):** ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దీక్ష విజయ్ దివాస్,ప్రత్యేక తెలంగాణ ప్రకటన ప్రక్రియ అనంతరం కేసీఆర్ దీక్ష విరమించిన రోజు సందర్భంగా చిల్కానగర్ చౌరస్తాలో పెద్దఎత్తున బాణాసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వచ్చి చౌరస్తాలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ కేసిఆర్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలసి పాలాభిషేకం చేసారు . పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి కి మిఠాయిలు తినిపించు కుంటూ సంబరాలు నిర్వహించుకున్నారు.అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ రథసారథి కేసీఆర్ 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి,ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రత్మక రోజు అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ , నెర్ధం భాస్కర్ గౌడ్ ,జల్లి మోహన్ గుడి మధుసూదన్ రెడ్డి ,పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి , కొంపెల్లి రవీందర్ ముదిరాజ్ ,ఆకిటి బల్ రెడ్డి, గిరెడ్డి జనార్దన్ రెడ్డి మాటేటి కైలాసం సకినాల ప్రసాద్ నేత, పత్తిపాక శంకర్ చారి, రఫీక్ ఆటో యూనియన్ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

### ఉంగరం గుర్తుకు ఓటేయండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాము

### మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం,డిసెంబర్9(జనం సాక్షి) :** మహేశ్వరం గ్రామంలోని ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... మహేశ్వరం గ్రామ అభివృద్ధి సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమన్నారు.మహేశ్వరం గ్రామ ఓటర్లందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని,వార్డు సభ్యుల అభ్యర్థులను భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు.

# కేసిఆర్ దీక్ష తర్వాతనే తెలంగాణ ప్రకటన వచ్చింది

### కాంగ్రెస్ సర్కార్ ప్రజలను పక్కదోవ పట్టిస్తుంది మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్9 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన తర్వాతనే అప్పటి కేంద్ర హెూంశాఖ మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేశారాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మంగళవారం విజయ దివస్ సందర్భంగా మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి,తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ సర్కార్ ప్రజలను పక్కదోవ పట్టిస్తుందన్నారు.రాష్ట్రాన్ని అస్థిరపరిచే నిర్ణయాలను తీసుకుంటుందన్నారు.కేసిఆర్ త్యాగాన్ని పీసీసీ అధ్యక్షుడు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం



**కూకట్‌పల్లి, డిసెంబర్ 09(జనంసాక్షి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్, శ్రీ హరినగర్‌లోని లిటిల్ ఏంజెల్ గ్రామర్ స్కూల్‌లో భారత రాజకీయాల్లో కీలక స్తంభంగా నిలిచిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కీలక కారణమైన సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పువ్వల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్న ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ వేడుకలు స్థానిక ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు, వివిధ కాలనీల ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ మాజి అధ్యక్షుడు కలికోట శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు వేరే రాష్ట్రం కోసం దశాబ్దాలుగా ఉన్న ఆశను నెరవేర్చిన నేత ఆమె. ఆమె చూపించిన ధైర్యమే తెలంగాణ ఏర్పాటుకు బలమైన మద్దతు అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, కార్యక్రమానికి హాజరైన పిల్లలకు పండ్లు, జ్యూస్, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు



**శామీర్ పేట్ ( జనంసాక్షి) :** సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని మూడు చింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యం లో బాణసంచ కాల్చి, ఘనంగా జన్మదిన వేడుకల కు ముఖ్య అతిథులుగా ఏఎంసి చైర్మన్ బొమ్మనపల్లి నరసింహులు ,ఏ బ్లాక్ ప్రెసిడెంట్ జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి , వేణు గోపాలరావు జయపాల్ రెడ్డి , జగన్నాథం, బసవ రెడ్డి, ఎక్స్ సర్పంచ్లు బాల నరసింహ, యాదగిరి, మాజీ ఎంపీటీసీలు అఖిల్ రెడ్డి, వెంకటేశం, టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు, జైపాల్ రెడ్డి, వైద్యనాథ్, వెంకటరమణారెడ్డి, వీరేశం గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ డిసెంబర్ 09 (జనంసాక్షి ):** రామంతాపూర్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సోనియాగాంధీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి.అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల కల సాకారం నెరవేర్చిన తెలంగాణ తల్లి అమ్మ సోనియా గాంధీ అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తోఫిక్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు రఫిక్,విజయ్ కుమార్,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,జిల్లా ఎస్ టి,తదితరులు పాల్గొన్నారు.

# దిల్వార్‌గూడ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం



**మహేశ్వరం, డిసెంబర్9(జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని దిల్వార్ గూడ గ్రామ పంచాయతీ ఏకగ్రీవమైంది.దిల్వార్ గూడ సర్పంచ్ అభ్యర్థి సభవాత్ మంజుల ఛత్రు నాయక్ ను ఏకగ్రవం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సభవాత్ మంజుల ఛత్రు నాయక్ మాట్లాడుతూ...దిల్వార్ గూడ గ్రామ పంచాయతి సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవం చేసిన గ్రామస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శామీర్‌పేట్‌లో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ



**శామీర్‌పేట, డిసెంబర్ 9 (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద సిద్దిపేటకు చెందిన బేతిగంటి కార్తీక్ గౌడ్- స్రవంతి దంపతులు, కుమారుడు నిహాన్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# మన్సాన్‌పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### ఫూట్ బాల్ గుర్తుకు ఓటు వేయండి మన్సాన్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను

### మన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వట్టేల పుష్పమ్మ మల్లేష్ యాదవ్



**మహేశ్వరం, డిసెంబర్9 (జనంసాక్షి) :** మన్సాన్ పల్లి గ్రామ ఓటర్లందరూ ఒక్కసారి ఆశీర్వదించాలని మన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వట్టేల పుష్పమ్మ మల్లేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా మన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వట్టేల పుష్పమ్మ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... మన్సాన్ పల్లి గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానన్నారు.మన్సాన్ పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.గ్రామ ఓటర్లందరూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు.